**Press release**

## భారత్ లో కిరాణా దుకాణాలకు సేవలందించేందుకు డిసెంబర్ నాటికి తన ఉనికి మూడింతలకు పైగా పెంచుకునేందుకు ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ ప్రణాళికలు

- కిరాణా దుకాణాలు ఇ-కామర్స్ ను అనుసరించడం అనేది 2021 జులై – డిసెంబర్ నాటికి దాదాపుగా మూడింతలు కానుంది. బి2బి వ్యవస్థ కొనుగోళ్ళకు ప్రాధాన్యపూరిత విధానంగా డిజిటల్ మార్గాన్ని ఎంచుకోనుందనే సంకేతాన్ని ఇది అందిస్తోంది.
- ఫ్లిప్ కార్ట్ హెూల్ సేల్ పై నమోదైన సరఫరాదారుల సంఖ్య 2021 చివరి నాటికి 58% పెరుగనుంది. ఇది స్థానిక వ్యాపారాల స్థితిగతులకు, అదే విధంగా జీవనోపాధులకూ ఊతం ఇవ్వనుంది.
- ఫ్లిప్ కార్ట్ హెూల్ సేల్ ఈ ఏడాది చివరి నాటికి భారతదేశంలో సుమారుగా 2,700 నగరాల్లో కిరాణాలకు సేవలు అందించనుంది. తద్వారా లక్షలాది చిన్న వ్యాపారులకు డిజిటల్ ప్రయోజనాలను అందించనుంది.

బెంగళూరు – ఆగస్టు 19,2021: దేశీయంగా వృద్ధి చెందిన డిజిటల్ బి2బి మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ భారతదేశంలో తన ఉనికిని మూడింతలు పెంచుకోనున్నట్లు నేడిక్కడ ప్రకటించింది. వ్యా పారాన్ని మరింత సులభతరం చేయడం, దేశవ్యాప్తంగా లక్షలాది చిన్న వ్యాపారులకు, కిరాణాలకు ప్ర యోజనం చేకూర్చడం లక్ష్యంగా సుమారుగా 2,700 నగరాల్లో తన సేవలను అందించనుంది.

2020 సెప్టెంబర్ లో ప్రారంభమైన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ 2021 మొదటి అర్థభాగంలో పటిష్ఠ వృద్ధిని సాధిం చింది. రిటైలర్లు, కిరాణాలు ఇ-కామర్స్ అనుసరించడం ఇందుకు బాట వేసింది. ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ లో కిరాణాలు ఇ-కామర్స్ ను అనుసరించడం అనేది గత ఏడాదితో పోలిస్తే, ఈ ఏడాది జనవరి – జూన్ లో రె ట్టింపు అయింది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే, 2021 జులై – డిసెంబర్ లో ఇది సాధిం చిన వృద్ధి 180 శాతంగా ఉంది.

డిజిటల్ బి2బి మార్కెట్ ప్లేస్ లో కలసి ప్రయాణిస్తున్న సరఫరాదారుల సంఖ్యలో కూడా వృద్ధిని ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ చవిచూసింది. సరఫరాదారుల సంఖ్య 2021లో 58 శాతం వృద్ధి చెందగలదని అంచనా. స్థానిక వ్యాపారాల వ్యవస్థకు, అదే విధంగా జీవనోపాధులకు ఇది మరింత ఊతమివ్వనుంది. కంపెనీ ఇ టీవల తన బెస్ట్ ప్రైస్

క్యాష్ అండ్ క్యారీ వ్యాపారాన్ని రీబ్రాండ్ చేసింది. ఈ వ్యాపారాన్ని అది 2020లో వా ల్ మార్ట్ ఇండియా నుంచి స్వాధీనం చేసుకుంది. ఒమ్నిచానల్ బిజినెస్ మోడల్ ద్వారా భారతదేశంలోని కిరాణాల ఉన్నతికి ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ కట్టుబడి ఉంది.

ఈ సందర్భంగా ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ అదర్ష్ మీనన్ మాట్లాడుతూ, "బి2 బి రిటైల్ వ్యవస్థకు మరింత సుసంపన్నత అందించడం, దేశవ్యాప్తంగా కిరాణాలకు సమస్యలను తొలగిం చే లక్ష్యంతో మేం ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ ను ప్రారంభించాం. మహమ్మారి సవాళ్లు విసిరినప్పటికీ, మేం కిరా ణాల నుంచి చక్కటి స్పందన పొందాం. వారంతా ఇప్పుడు డిజిటైజేషన్ ప్రయోజనాలను గుర్తించారు. త మ కొనుగోళ్ళకు ఇ-కామర్స్ ను చక్కటి మార్గంగా భావిస్తున్నారు. ఫ్లిప్ కార్ట్ గ్రూప్ నుంచి సాంకేతిక శక్తి సామర్థ్యాలను పొందడాన్ని మరియు దేశవ్యాప్తంగా జీవనోపాధులను, స్థానిక సరఫరా వ్యవస్థను మెరుగు పర్చడాన్ని మేం కొనసాగించనున్నాం" అని అన్నారు.

అంతకు ముందు ఏడాదికి అదే కాలంతో పోలిస్తే, 2021 జనవరి – జూన్ లో ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ తన కి రాణా కొనుగోలుదారుల సంఖ్యలో 17% వృద్ధిని చవిచూసింది. ఈ ప్లాట్ ఫామ్ పట్ల కిరాణాలు కనబరు స్తున్న నమ్మకాన్ని ఇది ప్రతిఫలిస్తోంది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చిచూస్తే, 2021 జులై – డిసెంబర్ మధ్య కాలంలో వీరి సంఖ్య 33% వృద్ధి చెందగలదని అంచనా.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ అత్యంత ముఖ్యమైన విభాగంగా కిరాణా కొనసాగనుంది. తక్కువ ధరలు, క్రెడిట్ ఆ ఫర్లు, వివిధ రకాల చెల్లింపు ఆప్షన్లు, ఫీట్ –ఆన్- స్ట్రీట్ అసోసియేట్స్ ద్వారా ఎండ్ టు ఎండ్ సేవలు, యాప్, క్యాష్ అండ్ క్యారీ స్టోర్స్ ద్వారా మెరుగైన ఉత్పత్తులకు ఇది యాక్సెస్ కల్పిస్తోంది. ఫ్లిప్ కార్ట్ హో ల్ సేల్ రీబ్రాండింగ్ అనేది కిరాణాలకు తిరుగులేని అనుభూతిని అందించనుంది. ముందెన్నడూ లేనంత సౌలభ్యాన్ని వారు పొందనున్నారు. దీంతో బెస్ట్ ప్రైస్ టచ్ పాయింట్స్ ఇప్పుడు ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ అ వుతాయి. ప్రముఖ ఓమ్ని చానల్ బి2బి సంస్థగా దీన్ని తీర్చిదిద్దుతాయి.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ డిజిటల్ విభాగంలో ఫ్లిప్ కార్ట్ గ్రూప్ అనుభవాన్ని, శక్తిసామర్థ్యాలను వినియోగించు కోనుంది. కొనుగోళ్లు చేసేందుకు ఇ-కామర్స్ ను అధికంగా వినియోగించుకుంటున్న కిరాణాలు, రిటైలర్ల కు మెరుగై న సేవలు అందించేందుకు వాటిని ఉపయోగించుకోనుంది. ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ దేశవ్యాప్తంగా

1.5 మిలియన్లకు పైగా సభ్యులకు సేవలు అందిస్తోంది. కిరాణాలు, హొరెకా (హోటల్స్, రెస్టారెంట్స్, కెఫెటెరియాలు), ఆఫీసులు, ఇనిస్టిట్యూషన్లు వీటిలో ఉన్నాయి.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ కొనుగోలుదారులు వివిధ రకాల విలువైన సేవలను పొందగలుగుతారు. ఫ్లిప్ కార్ట్ హామీతో కూడిన నాణ్యమైన ఉత్పాదనలు, సరళమైన, సౌకర్యవంతమైన వాపస్ లు, వేగంగా ఉత్పత్తుల ను నేరుగా వారి దుకాణాలకు అందించడం, సులభతరమైన ఆర్డర్ ట్రాకింగ్ సదుపాయం, ప్రతీ ఉత్పాదన పై మెరుగైన మార్జిన్లు లాంటివి వీటిలో ఉన్నాయి.

## ఫ్లిప్ కార్ట్ గ్రూప్ గురించి:

భారతదేశ అగ్రగామి డిజిటల్ కామర్స్ సంస్థల్లో ఫ్లిప్ కార్ట్ గ్రూప్ ఒకటి. దీని గ్రూప్ కంపెనీల్లో ఫ్లిప్ కార్ట్, మింత్రా, ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్, క్లియర్ ట్రిప్ ఉన్నాయి. ఈ గ్రూప్ భారతదేశ అగ్రగామి పేమెంట్స్ యాప్ అయిన ఫోన్ పే లో కూడా మెజారిటీ వాటాదారుగా ఉంది.

2007లో ప్రారంభమైన ఫ్లిప్ కార్ట్ లక్షలాది వినియోగదారులు, విక్రేతలు, వ్యాపారులు, చిన్న వ్యాపార సంస్థలకు భారతదేశ డిజిటల్ కామర్స్ విప్లవంలో భాగమయ్యేలా చేసింది. 350 మిలియన్లకు పైగా కస్టమర్లతో, 80కిపైగా విభాగాల్లో 150 మిలియన్లకు పైగా ఉత్పత్తులను అందిస్తోంది. భారతదేశంలో వ్యాపా రాన్ని ప్రజాస్వామీకరించేందుకు మేం చేస్తున్న ప్రయత్నాలు ఎందరికో యాక్సెస్ ను, అందుబాటును అం దించాయి. కస్టమర్లకు ఆనందాన్ని అందించాయి. వ్యవస్థలో ఎన్నో లక్షల ఉపాధి అవకాశాలను సృష్టించా యి. సాధికారికత కల్పించాయి. ఎన్నో వినూత్నతలు ప్రవేశపెట్టేందుకు ఇక్కడి ఎంఎస్ఎంఈలు మాకు స్ఫూర్తిగా నిలిచాయి. క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఈఎంఐ, ఈజీ రిటర్న్స్ వంటి అగ్రగామి సేవలను ఫ్లిప్ కార్ట్ పేరొందింది. కస్టమర్ కేంద్రిత వినూత్నతలు ఆన్ లైన్ షాపింగ్ ను లక్షలాది మంది భారతీయులకు మరింత చేరువ చేశాయి. అందుబాటు ధరలను అందించాయి. గ్రూప్ కంపెనీలతో కలిసి ఫ్లిప్ కార్ట్ సాంకే తికత ద్వారా భారతదేశంలో వ్యాపారాన్ని పరివర్తింపజేసేందుకు కట్టుబడి ఉంది.

For more information, please write to media@flipkart.com